

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 21 ఏప్రిల్ 2023 పేజీలు : 04


## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన మంత్రి ఉషాశ్రీ చరణ్



ముఖ్యమంత్రితో మంత్రి ఉషాశ్రీ కుటుంబ సభ్యులు

**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో గురువారం కుటుంబ సభ్యులతో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ కలిశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## ముస్లింల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- మత సామరస్యానికి ప్రతీకలు పండుగలు
- ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు ఇచ్చిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



ముస్లిం సోదరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**శింగనమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

ముస్లిం పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం ఎస్‌ఆర్‌ఐటి కళాశాలలో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి తలారి రంగయ్య, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్రమైనార్టీ డైరెక్టర్ గౌస్‌బేగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల పక్షపాతి అని గతంలో దివంగత నేత వైఎస్‌ఆర్ 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉర్దుని అధికార బాషగా ప్రకటించడం, సబ్‌ప్లాన్ ద్వారా నిధులుఅందించడం వంటి కార్యక్రమాలుచేపట్టిందన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఆమె దగ్గరుండి ఇఫ్తారు విందు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మార్కెట్‌యార్డుచైర్మన్ ఫయాజ్ బాషా, సాయినగర్ కార్పోరేటర్ సైఫుల్లా బేగ్, నార్పల మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిపి గువ్వల రాజశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, బికెఎస్ జడ్పిటిసి నీలం భాస్కర్, వైసీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, బలపనూరు అశోక్, నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పిటిసిలు ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఇఫ్తారును వడ్డిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు అందించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.



మసీదులో ముస్లీం సోదరులతో కలసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే.

**అనంతపురం రూరల్,ఏప్రిల్20ప్రభాతవార్త:**

మత సామరస్యానికి రంజాన్ పండుగని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్‌లోని మసీధులో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముస్లీం సోదరులకు ఇఫ్తారు విందు అందించారు. మొదట ముస్లీం మత పెద్దలతో కలసి మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అనంతరం ముస్లీంలకు ఇఫ్తారు విందును వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభిన్న మతాలు,కులాలు,సంస్కృతులు,ఆచార వ్యవహారాలు మన దేశంలో ఉన్నాయని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచేందుకు ఇలాంటీ పండుగలను సామూహికంగా నిర్వహించి ఐక్యత చాటుకుంటున్నామన్నారు.సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లీంల పక్షపాతి అని కొనియాడారు.ఆనాడు వైఎస్సాఆర్ ముస్లీంలకు 4శాతం రిజర్వేషన్ కల్పించి అన్ని విదాలా ముస్లీంలను ఆదుకున్నారన్నారు.నేడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉర్దూను రెండో అధికార భాషగా చేశారన్నారు. అదే విధంగా మైనార్టీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ అమలు చేస్తున్నారన్నారు.రంజాన్ పండుగను ముస్లీం కుటుంబాలన్ని సంతోషమంగా జరుపుకోవాలని ఆయన కోరారు.మసీదు అభివృద్ధికి కొంత నిధులు అందిస్తాన్నాని ఆయన మత పెద్దలకు తెలిపారు.అదే విధంగా నియోజకవర్గంలోని 6790 ముస్లీం,దూదేకుల కుటుంబాలకు శుక్రవారం రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తామన్నార ఈ కార్యమ్రంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహామ్మద్,తోగట కార్పొరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామోహన్,ఎస్ఐ.నబిరసూల్,సర్పంచ్ అంజినేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్,మండల కన్వీనర్ బండిపవన్‌కుమార్, నాయకులు బాలకృష్ణ, బానుకొటశివ, అలీఫిరా, మాబ్, అబ్దుల్లా, కుళ్లాయప్ప, ఖాసీం, ముస్లీం మత పెద్దలు,ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఇఫ్తారు విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

## ముస్లీం,మైనార్టీలకు అండ తెలుగుదేశం

తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత
పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్‌తోఫా పంపిణీ
ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు





మాట్లాడుతున్న సవిత.,సవిత వెంకటేశ్వరరావు లను సన్మానిస్తున్న దృశ్యం.



రంజాన్‌తోఫా కిట్లును అందిస్తున్న సవిత.

**పెనుకొండ ఏప్రిల్20 ప్రభాతవార్త**

ముస్లీం మైనార్టీకుల అండ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సవిత స్వగృహం వద్ద రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమ సభలో భారీ కేకు కోసి సంబంరాలు జరుపుకున్నారు. ముస్లీం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా సవిత మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో ప్రతి ఏటా రంజాన్ తోఫాలను అందించి నిరుపేద ముస్లీంకు అండగా నిలించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. వైకాపా అధికారం చేపట్టినప్పటినుంచి రంజాన్ తోఫాను తొలగించారన్నారు. చంద్రబాబునాయుడు బాటలోనే ప్రతి ఏటా ముస్లీం మైనార్టీలు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోడానికి రంజాన్ తోఫా కిట్లును పంపిణి చేస్తున్నాన్నారు. ముస్లీం, మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి అని ద్వజమెత్తారు. దుల్హన్‌పథకం వంటి పథకాలతో ముస్లీం అభివృద్ధికి కృషిచేసిన పార్టీ తెలుగుదేశంఅన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ముస్లీం, మైనార్టీలకు అన్ని విధాలుగా మోసం చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్ధతునిచ్చి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.ముస్లీం మైనార్టీ నాయకులు సవిత వెంకటేశ్వరావు దంపతులకు గజమాలతో సత్కారించారు. పట్టణంలోని 1500 నిరుపేద ముస్లీం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదవ నాయుడు, మాజీ జెడ్పీటీసీ,రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ మండలపార్టీ కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు సూర్యనారాయణ, జప్రుల్లాఖాన్, వెంకటరమణ, వెంకటేశులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాగేచెరువు సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ ప్రసాద్,మావటూరు గోపాల్,దాదు,బాబుల్‌రెడ్డి, తివేంద్ర నాయడు, ముస్లీం మైనార్టీనాయకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తన పాల్గొన్నారు.

## పొలంలోకి అడుగు పెట్టిన ప్రతీసారి

# రైతు ఆదాయం పొందాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి - రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళాలి
- రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రాజశేఖర్

**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో**

రైతులు పొలంలోకి దిగిన ప్రతిసారీ ఆదాయం అందించే ఏటిఎం మోడల్‌ను రైతులందరూ అవలంభించేలా రోజులు రావాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆకాంక్షించారు. అతి తక్కువ పెట్టుబడితో, తక్కువ విస్తీర్ణంలో, కృత్రిమ రసాయనాలు అవసరం లేకుండానే వివిధ రకాల పంటలు ఏక కాలంలో పండిస్తూ సొమ్ము చేసుకునే విధానం రైతులకు లాభసాటిగా ఉండటంతోపాటు ఆరోగ్య కరమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించేందుకు దోహదపడుతున్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్, ఏటిఎం మోడల్ రూపకర్త, ఏపిసిఎన్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్‌లు కళ్యాణదుర్గం మండలం, మల్లాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రకృతి వ్యవసాయం ఆధారంగా రూపొందించిన ఏటిఎం మోడల్ ద్వారా రైతు ఎవరి దగ్గరా చేయి చాచాల్సిన అవసరం ఉండదని, నేలతల్లిని అడిగితే డబ్బులు చేతికి అందుతాయనాన్రు.



కళ్యాణదుర్గం మండలం మల్లాపురంలో పంట పొలాలను పరిశీలిస్తున్న అధికారులు





విజయ్‌కుమార్ రూపొందించిన ఏటిఎం మోడల్ రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తుందని జోష్యం చెప్పారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్ మాట్లాడుతూ.. రానున్న రెండేళ్లలో మల్లాపురంగ్రామంలో రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మహిళా సంఘాలను స్తానికంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసే దిశగా ప్రభుత ్వం అడుగులు వేస్తోందన్నారు. ఏటిఎం మోడల్‌ను రైతుల్లోకి తీసుకెళ్లాలని స్వయం సేవా సంఘాల మహిళలకు ఏపిసిఎన్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్, డిపిఎం లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు 73వ జన్మదిన వేడుకలు

- వచ్చే ఎన్నికల్లో చంద్రబాబే ముఖ్యమంత్రి - 73 ఏళ్ల వయసులో ఆయన పడుతున్న కష్టం ప్రజలు చూస్తున్నారు
- మాజీ మంత్రి పరిటాల సునీత నివాసం వద్ద ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు - వందలాది మంది ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన పరిటాల సునీత



తోఫా పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత



కేక్ తినిపిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని తన స్వగృహంలో గురువారం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అనంతపురం రూరల్, రాప్తాడు తదితర ప్రాంతాల నుండి వందలాదిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య మాజీ మంత్రి పరిటాల సునీత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ ఎన్ఆర్ కాలనీలోని దాదాపు 300 కుటుంబాలకు 8 రకాల నిత్యావసరవస్తువులతో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అలాగే రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయనగర్ కాలనీవాసులకు 150 కుటుంబాలకు 5 రకాల నిత్యావసరవస్తువులతో రంజాన్ తోఫా అందచేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ 73 ఏళ్ల వయసులో మండుటెండలో చంద్రబాబు ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. అర్ధరాత్రి వరకు జనం మధ్యనే వుంటూ జనం సమస్యలు తెలుసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారన్నారు. ఏ నాయకుడైనా తన జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య లేదా కార్యకర్తల మధ్య జరుపుకుంటారని కానీ చంద్రబాబు మాత్రం జనం మధ్య జరుపుకుంటున్నారని ఆయన నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు. ఓవైపు నారా లోకేష్ మరోవైపు చంద్రబాబు సతీమణి ఆయన కోడలు భిన్న మార్గాల్లో ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. ప్రజల కోసం ఇంత కష్టపడుతున్న చంద్రబాబును మరోమారు సిఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. గతంలో రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి పండుగలు వచ్చాయంటే ప్రజలకు కానుకగా నిత్యావసరసరుకులు అందించేవారని అయితే ఇప్పుడు ఏ పండుగ వచ్చినా అలాంటి పరిస్థితి లేదన్నారు. నిత్యం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేయబడుతూ ధరలు ఆకాశాన్ని అంటేలా చేసిన జగన్‌కు రాబోవు రోజుల్లో ప్రజలు ఖచ్చితంగా బుద్ది చెబుతారన్నారు. మేబు అధికారంలోకి వచ్చిన తరువాత ఖచ్చితంగా పండుగలకు ఇచ్చే కానుకలను మళ్లీ ప్రారంభిస్తామని పరిటాల సునీత స్పష్టం చేశారు.

## భూహక్కు భూ రక్ష పథకం సకాలంలో పూర్తయ్యేలా చూడండి

### - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

జగనన్న భూ హక్కు, భూరక్ష పథకం క్రింద రీసర్వే రెండవ ఫేజ్ గ్రౌండ్ టు థింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్, వెక్టరైజేషన్, డిఎల్ఆర్ పబ్లిష్ చేయడం, హక్కుపత్రాలు అందజేయడం వంటివి సకాలంలో పూర్తయ్యేలాచూడాలని, ఇందుకోసం ప్రణాళిక బద్దంగా ముందుకెళ్ళాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. గురువారం రీ సర్వే, ఇంటి స్థలాలు, హౌసింగ్, పర్యాటక శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖల అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిల్లా నుండి కలెక్టర్ అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సంబంధిత జిల్లా అధికారులు హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, మొదటి ఫేజ్ క్రింద రీ సర్వే ప్రక్రియ పూర్తయిన వాటికి రాళ్ళు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. రాళ్ళు తగినన్ని అందుబాటులోకి వస్తాయని, ఈ నెల లోపు ఈ ప్రక్రియ పూర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, డ్వామా పిడి రామాంజినేయులు, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మకదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, డిసిఓ కృష్ణానాయక్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సిడిపిఓ విజయ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పాల్గొన్న ఇతర ఉన్నతాధికారులు

## సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

అనంతలో తెలుగుదేశం ప్రభుత్వంలో సాధించిన ప్రగతి, నేటి ప్రభుత్వ అలసత్వానికి, నిర్లక్ష్యానికి ప్రత్యక్ష దర్పణాలుగా నిలిచిన వాటిని స్వయంగా పరిశీలించి, వైసీపీ ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి. గురువారం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన వాటిని, పరిశీలించి సెల్ఫీ తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగరంలోని పేద ప్రజల కోసం 6వేల బహుళ అంతస్తుల గృహ సముదాయం టిడ్కో ఇళ్లను 90 శాతం పూర్తి చేస్తే, నేటి వైసీపీ ప్రభుత్వం పది శాతం కూడా పూర్తి చేయలేని, అసమర్థ ప్రభుత్వంగా నిలుస్తోందన్నారు. రూ.7కోట్లతో పద్మశ్రీ కల్లూరి సుబ్బారావు మ్యూజియం పనులు నేటికీ పూర్తి కాలేదన్నారు. నగరంలోని పాత ఊరు ప్రజలు ఆహ్లాదంగా, ప్రశాంతంగా గడపడానికి ఎన్టీఆర్ ఉద్యానవనం ప్రారంభిస్తే, నేడు అది పూర్తిగా కంప చెట్లతో నిండిపోయిందన్నారు. గత ప్రభుత్వంలో మేము చేసిన అభివృద్ధి తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా అన్నారు.





సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

03ATP20_03ATP20.qxd 20-04-2023 PM 11:21 Page 1



# గతం కంటే ఈ సారి మెరుగైన ఫలితాలు వస్తాయి

## - టెన్త్ స్పాట్ వాల్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్జేడీ



స్పాట్ వాల్యూషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి, డీఈవో యం. సాయిరామ్, ఏసి గోవిందునాయక్



మెడికల్ క్యాంప్‌లో మందులను పరిశీలిస్తున్న డీఈవో

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న టెన్త్ స్పాట్ వాల్యూషన్ కేంద్రాన్ని ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్, ఆర్జే డీ, అబ్జర్వర్ బి.నప్రతాప్‌రెడ్డి పరిశీలించారు. మొదట ఆర్జేడీకి డీఈవో యం. సాయిరామ్, ఏసి గోవిందనాయక్, డిప్యూటీ డీఈ వోలు పద్మప్రియ, శంకర ప్రసాద్ కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆర్జేడీ డీఈవో, ఏసి, డిప్యూటీ డీఈ వోలతో కలిసి స్పాట్ వాల్యూషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ...టెన్త్ స్పాట్ వాల్యూషన్ ప్రక్రియ సజావుగా జరుగుతుందని, టీచర్లకు కావాల్సిన వసతులు కూడా అన్ని కల్పించారని తెలిపారు. స్పాట్ వాల్యూషన్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. స్పాట్ డ్యూటీకి వచ్చిన టీచర్లు అందరూ నిబం ధనల కు లోబడి పనిచేయాలన్నారు. ఈసారి పదో తరగతి పరీక్షల ఫలితాలు గ్రేడ్ రూపంలో కాకుండా మార్కుల రూపంలో ఫలితాలు వస్తాయన్నారు. ఫలితా లు ఎప్పుడు విడుదల చేస్తార న్నది ఇంకా నిర్ణయం తీసుకోలేద న్నారు. మే నెలలో వచ్చే అవకాశం వుంది. గతం కంటే ఈ సారి టెన్త్‌లో మెరుగైన ఫలి తాలు వస్తాయని ఆకాక్షించారు. 98 డీఎస్సీ టీచర్లకు శిక్షణ ఇస్తామన్నారు.

**మెడికల్ క్యాంపు ఏర్పాటు :** .ప్రస్తుతం ఎండలు ఎక్కువుగా ఉంటున్న నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి స్పాట్ వాల్యూషన్ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించారు. ఈ మెడికల్ క్యాంప్‌ని డీఈవో పరిశీలించి ఏఏ మందులు అందుబాటులో ఉంచారోనని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

**ఆర్జేడీకి స్వాగతం :** ఆర్జేడీ బి.ప్రతాప్‌రెడ్డి స్పాట్ వాల్యూషన్ కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ హెచ్‌ఎం, ఎంఈవో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.గురుప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులు పురుషోత్తం బాబు, అధ్యక్షులు సుబ్రమణ్యం, గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు, శివయ్య, ప్రధాన కార్యదర్శి రవీంద్ర తదితరులు కలిసి డీఈవో సమక్షంలో పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

# దాన ధర్మాలకు ప్రతీక రంజాన్.. మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

## - వంద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేసిన మహమ్మద్‌రఫీ

పామిడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

దాన ధర్మాలకు ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన టిడిపి జిల్లా మైనార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందిస్తున్న కార్యక్రమానికి హాజరైన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జితేంద్రగౌడ్ మాట్లాడుతూ ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందిస్తున్న మహమ్మద్‌రఫీని అభినందించిన ఆయన ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మైనార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఆనందంగా గడుపుకోవాలన్న ఉద్దేశ్యంతో వంద కుటుంబాలకు రంజాన్ తోపాను అందించటం జరిగిందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో సేవాభావాన్ని పెంపొందించటమే రంజాన్ తోఫా ముఖ్యఉద్దేశ్యం అన్నారు. రంజాన్ మాసం ముస్లిం సోదరులు ఉపవాసం ఉంటూ అత్యంత భక్తిశ్రద్దలతో ఎంతో పవిత్రంగా ప్రార్థనలను నిర్వహిస్తారని వారి కుటుంబాలకు రంజాన్ తోఫాను అందించటం ద్వార పుణ్యఫలం సిద్దిస్తుందని తెలిపారు. సేవా భావాన్ని కలిగివుంటూ పార్టీ అభివృద్దికి పాటుపడుతూనే రాబోవు ఎన్నికల్లో టిడిపి విజ యమే లక్ష్యంగా ముందుకు సాగుతూ చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి సైనికుల్లా పోరాడుతా మని తెలియజేశారు. ఈకార్యక్రమంలో రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, క్లష్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ టి.టి.రమ ణరావు, నాయకులు బాబాఫకృద్దీన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న మహమ్మద్‌రఫీ.

# పామిడిలో మూడిళ్ళలో చోరీ

## - నగదు, తులాల బంగారు ఆభరణాలు అపరహరణ - పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు.. చోరీకి గురైన ఇళ్ళను పరిశీలించిన క్లూస్ టీం

పామిడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

అదేదో మారుమూల ప్రాంతం కాదు పట్టణం నడిబొడ్డునున్న ఏరియా.. ఇవేవీ మాకు కనపడవు వినపడవంటూ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఒకే చోట మూడిళ్ళ బీరువాల్లోని బంగారు ఆభరణాలు, నగదును చోరీకి పాల్పడ్డ సంఘటన స్థానిక ఎద్దులపల్లి రోడ్డు రైల్వేగేటు సమీపాన గురువారం వేకువ జామున చోటుచేసుకుంది. ఎద్దుపల్లి రోడ్డులోని రైల్వేగేటు సమీపాన నివాసముంటున్న తూర్పింటి మల్లిఖార్జున ఇంటిలో రూ.1.06 లక్షల నగదు, 2 జతల కమ్మలు, 1 జత గుండ్ల కమ్మలు, 6 ఉంగరాలు, మాటీలు, పట్టీలు, బంగారు శ్రీనివాసులు ఇంటిలో రూ.73 వేల నగదు, 2 ఉంగరాలు, సోమశేఖర్ ఇంటిలో 6 జతల కమ్మలు, 5 ఉంగరాలు, బ్రాస్‌లైట్, గుండ్లచైన్, మాటీలు, చెంపచారీలు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు తెలియజేసిట్లు బాధితులు తెలిపారు. సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ చాంద్ బాషాలు చోరీకి గురైన ఇళ్ళను పరిశీలించి క్లూస్ టీంను రప్పించారు. చోరీకి గురైన ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించిన క్లూస్ టీం సభ్యులు ఇంటి తలుపులు, తాళాలు, బీరువా, బంగారు ఆభరణాల డబ్బాలపై దుండగుల వేలి ముద్రలను సేకరించటానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టారు. ఇదిలావుండగా పట్టణ నడిబొడ్డున ఉన్నటు వంటి ఇళ్ళలో గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ళ గొల్లాలను కట్‌చేసి బీరువాల్లోని బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్ళటం పట్టణంలో చర్చానీయాంశంగా మారింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేస్తున్నారు. పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేయాలని లేనిపక్షంలో దుండగులు మరికొన్ని చోట్ల చోరీలకు పాల్పడే ప్రమాదమందని పలువురు వాఖ్యానిస్తున్నారు.



.పరిశీలిస్తున్న క్లూస్ టీం సభ్యులు

# ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

శింగనమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. గురువారం తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనా యుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నేతలు గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ సభ్యులు, తెలుగు యువత సభ్యు లు, బిసి సెల్ పార్లమెంట్ కమిటీ సభ్యులు, తెలుగు రైతు పార్లమెంట్ కమిటీ సభ్యులు, వాణిజ్య విభాగం, శింగనమల నియోజకవర్గ బిసి సెల్, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చా ర్జులు, తెలుగు యువత ఐ టిడిపి తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన టీడీపీ శ్రేణులు



సమావేశంలో ప్రసంగిస్తున్న దండు శ్రీనివాసులు

# ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డికి ఏపిటిఎఫ్ వినతి పత్రం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

10వ తరగతి మూల్యాంకన కేంద్రం సందర్శించిన ప్రాంతీయ విద్యా సంచాలకులు ప్రతాప్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ కలిసి క్రింది డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఎస్ఎస్‌సి 2023 అనంతపురం స్పాట్ వాల్యూయేషన్ కేంద్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేసి స్పాట్ వాల్యూయేషన్ పూర్తి అయిన వెంటనే ఎసిఓ, సిఈ, ఎఈ, స్పెషల్ అసిస్టెంట్‌లకు పూర్తి స్థాయిలో రెమ్యూనరేషన్ చెల్లించాలన్నారు. ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండటం వలన స్పాట్ వాల్యూయేషన్ కేంద్రంలో చల్లని తాగునీటి వసతి కల్పించారు. స్పాట్ వాల్యూ యేషన్ కేంద్రంలో క్యాంటీన్ వసతి కల్పించారు. స్పాట్ వాల్యూ యేషన్ కేంద్రంలో ఎవరికైనా తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురైతే వారిని వెంటనే రిలీవ్ చయాలని, సిక్‌రూమ్ ఏర్పాటు చేయాలని, ముస్లింలకు ముఖ్యమైన పండుగ రంజాన్ రోజు ముస్లిం ఉపాధ్యాయులకు ఎక్సెంప్షన్ ఇవ్వాలి, సస్పెండ్ అయిన రీవోక్ అయిన 8 మంది ఇన్విజి లేటర్లకు సస్పెన్షన్ పీరియె డ్‌కు ఎలిజిబుల్ లీవ్ శాన్షన్ చేయాలి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి, సంఘ నాయచీప్నిజికులు ఛాయప్ప, చిదంబరరెడ్డి, కోటిగా రి వన్నప్ప, హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఏపిటిఎఫ్ నేతలు

## కాలువ అరెస్టును ఖండించిన దండు శ్రీనివాసులు

శింగనమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



దండు శ్రీనివాసులు

అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఖండించారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అనుమాపురం అభివృద్ధిపై విసిరిన సవాల్‌ను స్వీకరించిన కాలవ శ్రీనివాసులు ఆ గ్రామానికి చేరుకుని అభివృద్ధి చేసింది ఎవరో గ్రామస్తులను అడిగి తెలుసుకుందాం రా అని గ్రామంలోకి వెళ్లి సవాల్ విసిరారు. వెంటనే కణేకల్లు మండలం రామాపురంలో ఆయనను అరెస్టు చేయడాన్ని దండు శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు.

## చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

శింగనమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని దుర్గాంజి నేయ స్వామి దేవాలయంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన ఆయురారో గ్యాలతో బాగుండాలని, 101 టెంకాయలను కొట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని , దేగల శ్రీనివాసులు, దండు విజయ్‌కుమార్, నరేంద్ర కుమార్ యాదవ్, చెండ్రాయుడు, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయ ణస్వామి, దాల్‌వీర నారాయణ, ఎరిస్వామి, చిరంజీవి, శ్రీనివాస్‌నాయక్, సుధాకర్, రవి, అంజి, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు

## ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యూషన్ సిబ్బందికి రెమ్యునరేషన్ పెంచడం హర్షనీయం - వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఎస్ఎస్‌సి-2023 పరీక్షల నిర్వహణ, స్పాట్ వాల్యూయేషన్‌లో పాల్గొనే సిబ్బందికి రెమ్యునరేషన్ పెంచుతూ ప్రభుత్వం న ఇర్ణయం తీసుకోవడం పట్ల వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉత్తర్వులు వెలువడడానికి ముఖ్య కారకులైన వైఎస్ఆర్‌టిఎఫ్ ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, ఎంవి రామచంద్రారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా వేడిగాలులు అధికంగా ఉన్న నేపథ్యంలో పాఠశాలల పనివేళలు మార్చుతూ నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌టిఎఫ్ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ పి.అశోక్‌కుమార్‌రెడ్డి, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గోవిందరెడ్డి, రాష్ట్ర నాయకులు నాగిరెడ్డి, రమణ, నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాగిజావా బదులుగా వారం రోజులకు చిక్కీలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

జిల్లాలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమేమనగా ఎండిఎం డైరెక్టర్ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజన పథకములో భాగంగా సరఫరా చేయుచున్న చిక్కీలను రాగిజావా బదులుగా వారం రోజులు పిల్లలకు అందజేయవలసిందిగా తెలియజేశారు. ఈ ఉత్తర్వులను విద్యా సంవత్సరం ముగియు వరకు పాటించ వలయునని తెలియజేశారు.

# మహాబోధి కృష్ణమూర్తికి గుర్రం జాషువా పురస్కారం



మహాబోధి కృష్ణమూర్తి

అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరానికి చెందిన మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దాసన్నగారి కృష్ణమూర్తి మహాకవి గుర్రం జాషువా పురస్కారంకు ఎంపికయ్యారు. సాహితీ కళా సంస్కృతిక రంగాల్లో విశేష సేవలందిస్తున్న వారికి తెనాలికి చెందిన పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ సంస్థ వారు ప్రతియేటా గుర్రం జాషువా పురస్కారాలను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా 2023 సంవత్సరానికి దాసన్నగారి కృష్ణమూర్తికి సాహిత్య కళాభూ షణ్ బిరుదుతో గుర్రం జాషువా పుపరస్కారం అందజేస్తున్నట్లు కమిటీ వ్యవస్థాపకులు డా.పెద్దేటి యోహాను ప్రకటించారు. కృష్ణమూర్తి ప్రముఖ సాహితీ వేత్తగా అనేక రచనలు చేస్తూ, మహాబోధి సంస్థ ద్వారా విస్తృత స్థాయిలో సాహితీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా గత 3 దశాబ్దాలుగా అనంతపురం జిల్లా కేంద్రం నుంచి గుర్రం జాషువా సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తున్నారు. అలాగే అనంతపురం నగరంలో జాషువా విగ్రహ ప్రతిష్టించడంలో కమిటీ కార్యదర్శిగా క్రియా శీలకంగా వ్యవహరించారు.

వీరి సేవలను గుర్తిం చిన ఈ సంస్థ వారు జాషువా పురస్కారానికి ఎంపిక చేశారు. కృష్ణమూర్తికి జాషు వా పుర స్కారం ప్రకటించిన సందర్భంగా ప్రముఖ సాహితీ వేత్తలు, రచయితలు ఆచార్య బాలసుబ్రహ్మణ్యం, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, డా.పతికి రమేష్ నారాయణ, డా.శాంతినారాయణ, బండి నారాయణస్వామి, డాక్టర్ గేయానంద్, బిక్కి కృష్ణ, డా.తూముచర్ల రాజారాం నాగలింగయ్య, సాకే శ్రీహరి, తోట నాగరాజు, గంగిరెడ్డి, అశ్వర్థరెడ్డి తదితరులు అభినం దనలు తెలిపారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలో గల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఎటిపి-7 బ్రాంచ్ పాఠశాలలో పర్వీన్ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి కోఆర్డినేటర్ తిరుమలేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరనయ్యారు. ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఇంత దిగ్విజయంగా పూర్తి అవ్వడానికి నిరంతరం కృషి చేసి న అధ్యాపక బృందానికి పాఠశాల అభివృ ద్దిలో పాలుపంచుకున్న పిల్లల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు పాడినటువంటి పాటలను, సాంస్కృతిక కార్యక్రమాలను కొనియాడారు. పిల్లల కేరింతలు తల్లిదండ్రుల ఆనంద డోలికలు చూస్తూ తన బాల్యాన్ని నెమరు వేసుకున్నారు. పాఠశాల దశలో ఇటువంటి కార్యక్రమాలు ఏవి ఉండేవి కాదని తనకు బాల్యంలో జరిగిన ఆ లోటుని నేటితరం విద్యార్థులు మిస్ అవ్వకూడదని తాను విద్యా సంస్థల్లో కొనసాగుతున్నంత కాలం ఇటువంటి మరిన్ని ఆనందాలను విద్యార్థులకు అందివ్వడానికి ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్ర మోహన్, ప్రైమరీ ఇన్‌చార్జ్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కోమలి, ఇతర అధ్యాపక బృందాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.



గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ఆత్మకూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు ఆత్మకూ రులో మండల కన్వీనర్ శ్రీనివా సులు, బోయ-వాల్మీకీ సాధికార ఫెడరేషన్ నియోజవర్గ అధ్యక్షుడు కందుల ఓబుళపతి,పార్లమెంట్ మహిళ సాధికార సభ్యురాలు పెద్ద లక్ష్మక్క ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల తెదేపా నాయకులు, కార్య కర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన సుఖసంతో షంగా ఉండాలని కోరుకున్నారు. అన్నదానం నిర్వహించారు.వచ్చే ఎన్నికలో తెలుగుదేశం పార్టీని గెలిపించు కొనుటకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ హనుమప్పచౌదరి, మనో రంజన్,గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మయ్య, తెలుగు యువత అధ్యక్షులు అంకె ఆనంద్,నాయీ బ్రహ్మణ అధ్యక్షులు ఆనంద్, రైతు సంఘం నాయకుడు రవీంద్రరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు ఓబులేసు, మండల తెదేపా నాయకులు రాజారమేష్, అక్కు లప్ప,రామ దాసు,అద్దెప్ప మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబా,మల్లన్న, బాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

## మోడి వ్యతిరేక విధానాలపై సిపియం,సిపిఐ ప్రచార భేరి

ఆత్మకూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

బిజెపి మతోన్మాద కార్పోరేట్ అనుకూల ప్రైవేటీకరణ విదానాలను నిరసిస్తూ ఈ నెల 14 నుంచి 30వ తేది వరకు దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రచార భేరి గోడలపత్రికలను సిపియం మండల కార్యదర్శి శివ శంకర్ అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి నిత్య వసర వస్తువులు ధరలు అదుపు చేయడంలో మోడి సర్కార్ ఘోరంగా వైఫల్యం చెందినదని విమర్శించారు. మోడీ చెస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రాన్నికి ప్రత్యేక హోద, వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వకపోగా ఉత్తరాంధ్ర జిల్లాకు తలమానకంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేస్తున్నారన్నారు.ఈ కార్యక్ర మంలో సిపియం,సిపిఐ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ప్రచార భేరి నిర్వహిస్తున్న సిపియం నాయకులు

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు 5వ రోజు కొనసా గాయి. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం హై స్కూల్ దెయ్యా లకుంటపల్లి గ్రామంలో ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. అలాగే సక్ష్యం వారి సహకారంతో పుష్ప గిరి కంటి ఆసు పత్రి (కడప) వారి సౌజన్యంతో వెంకటాపురం, దయ్యాలకుంటపల్లి గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలునిర్వహించారు. 38 మందికి ఆపరేషన్లు అవసర మయ్యాయని కంటి వైద్య నిపుణులు వెంకటేష్, గురువయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్ష్యం సభ్యులు ఆనంద్, నాగేంద్ర, సుధాకర్, అనిమేష్, వాలెంటీర్లు సాంబశివ, అభి, అశోక్, మునీ శ్వర్, శివ, ముని, జ్ఞానే శ్వర్, వందన, నికిత, కార్తిక్, ప్రత్యూష, సుష్మ, అఖిల, మైత్రి, స్రవం తి, భావన, యమున, శాలిని, మురళీ, రమద్య, వర్సిత, భార్గవ్, నారాయ ణస్వామి తదితర ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.



శ్రమదానం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అన్నదానం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, స్వర్ణాంధ్ర నిర్మాత, నారాచంద్ర బాబు నాయుడి 73వ జన్మదినం సందర్భంగా గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి బంధువులకు జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం. ఈ సందర్భంగా సరిపూటి రమణ మాట్లాడుతూ.. ఈ రాష్ట్రానికి దిశా నిర్దేశం చేయగల ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు మాత్రమే అని, అతి చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా, మంత్రిగా ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి సేవలు అందిం చిన ఉభయ తెలుగు రాష్ట్రాలను ప్రపంచపటంలో గుర్తింపు తెచ్చేల చేసిన వ్యక్తి అని కొనియాడారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రి మీరే కావాలని, రాష్ట్ర అభి వృద్ధి మీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న పాలొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధి కార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, నగర మహిళా అధ్యక్షురాలు విజయ శ్రీరెడ్డి, మాజీ కార్పోరేటర్ నటేష్ చౌదరి, జానకీ, షరీన, కవిత పూల బాషా, సరిపూటి శ్రీకాంత్, నాగరాజునాయుడు, చెరుకుతోట పవన హొన్నూరు, చీర్రోళ్ల రామాంజి, వెంకటేష్, పరంధామ, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశానికి 23న రాత పరీక్ష

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

గుత్తి మండల రజాపురం గ్రామంలో (గుత్తి-గుంతకల్లు మార్గం) డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో జూనియర్ ఇంటర్, 5వ తరగతిలో ప్రవేశమునకు పరీక్ష ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్ఎస్ ఉషారాణి తెలియజేశారు. 5వ తరగతికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, జూనియర్ ఇంటర్ ప్రవేశానికి మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్ష నిర్వహించబడును. విద్యార్థులు తమవెంట హాల్ టికెట్టుతోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్ బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ తీసుకునొ ఒక గంట ముందు హాజరు కావలెనని, హాల్ టిక్కెట్లను వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

## రెమ్యునరేషన్ పెంపు జీవో విడుదలపై హర్షం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త


ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్, స్పాట్ వ్యాల్యూషన్‌లో పాల్గొనే సిబ్బందికి చెల్లించే రెమ్యునరేషన్ పెంచుతూ జిఓ నెంబర్ 37 ఉత్తర్వులు రావడానికి కృషి చేసిన ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానందరెడ్డికి పాఠశాల విద్య కమీషనర్ సురేష్‌కుమార్, ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్‌కి రేట్స్ పెంచాలని డిమాండ్ చేసి చాలా చాలా సంవత్సరం తర్వాత రేట్లు పెంచడానికి కృషి చేసిన సోదరి ఎమ్మెల్సీ కల్పలతరెడ్డికి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి అనంతపురం జిల్లా పిఆర్‌టియు పక్షాన తెలియజే స్తూ, ఆ సంఘం నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, బాబయ్య, శ్రీరాములు తదితరులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## భవిష్యత్తు టిడిపిదే

### - తెలుగుయువత నేత నారాయణరెడ్డి

పామిడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

భవిష్యత్తు టిడిపిదే అని రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించి చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని తెలుగుదేశంపార్టీ తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ వేడుకలను గురువారం తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో అపార అనుభవాన్ని ఘడించిన చంద్రబా బునాయుడు మంచి పరిపాలానాద్యక్షులుగా ఖ్యాతిని ఘడించారని తెలిపారు. టిడిపిని దేశవ్యాప్తింగా విస్తరింపజేసి ప్రజాభ్యున్నతికి పాటుపడిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుయువత ఉపాధ్యక్షులు శ్రీరామ్, టిడిపి నాయకులు జగన్‌గౌడ్, ధనుంజయ, రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న నారాయణరెడ్డి

## చంద్రబాబునాయుడుని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టి.స్వప్న

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్దయర్శి టి.స్వప్న జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదినం పురస్కరించుకుని స్వప్న చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనంతపురం జిల్లాలోని పలు విషయాలను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం పని చేసి పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. తెలుగు మహిళలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## అనంతపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జెయల్ మురళీ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ టిడిపి నేత జెఎల్ మురళీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలోని అన్నా క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎల్ మురళీ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళీ, సైఫుల్లా బేగ్, అనిల్, ప్రమీలమ్మ, రమాదేవి, నూర్జహాన్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

## టిడిపి బిసి సెల్ నగర అధ్యక్షులు పోలన్న ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను టిడిపి బిసి సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. కార్యక్ర మంలో టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహులు, వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్య దర్శి వంకదారి వెంకటకృష్ణ, దూదేకుల సంఘం జిల్లా నాయకులు బాబా ఫకృద్దీన్, రజక సాధికారక జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సిమెంట్ పోలన్న మాటాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్దిలో నారా చంద్రబాబునాయుడు పాత్ర గణనీయమైందన్నారు. ఆయన విజన్‌లో నేడు హైదరాబాద్ విశ్వనగరంగా పేరొం దిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

